



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు 8


# పాలనలోనూ, సేవల్లోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్

- 315 కీలక ప్రగతి సూచికల్లో జిల్లా నెం.1
- అయితే ఏ గ్రేడ్ నుంచి ఏ ప్లస్ (అచీవర్) గ్రేడ్ సాధనకు కృషిచేయాలి
- జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ)లో నెం.2కు చేరుకోవాలి
- స్వర్ణాంధ్ర @2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి
- పీఎం సూర్యఘర్‌తో విద్యుత్ ఉత్పత్తిదారులుగా వినియోగదారులు
- ప్రతి నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు
- ప్రతి మండలంలోనూ చిన్న పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు చొరవ
- వ్యక్తి కేంద్రీకృత డిజిటల్ అనుసంధాన ఆరోగ్య సేవలపై దృష్టి
- జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో వివిధ శాఖలకు సంబంధించి 315 కీలక ప్రగతి సూచిక (కేపీఐ)ల్లో 83 స్కోరుతో జిల్లా రాష్ట్రంలోనే నెం. 1గా నిలిచిందని, ఇందుకు కలెక్టర్ సారథ్యంలోని జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నానని.. అయితే ఫ్రంట్ రన్నర్‌గా ఉన్న జిల్లా ఏ ప్లస్ అచీవర్ స్థాయికి చేరుకునేందుకు కృషిచేయాలని, గౌరవ సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా పాలనలోనూ, సేవల పంపిణీలోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ స్ఫూర్తితో పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన నగరంలోని ఇరిగేషన్ కాంపౌండ్ రైతు శిక్షణ కేంద్రంలో 4వ జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, రుహుల్లా, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం

2

నిమ్మకూరులో...

# నారా భువనేశ్వరి పర్యటన

- గ్రామం మొదట్లో స్వాగతం పలికిన కలెక్టర్, మంత్రి కొల్లు, ఎమ్మెల్యే వర్ల తదితరులు
- తమ ఊరి ఆడపడుచుకు హారతులతో స్వాగతం పలికిన గ్రామ మహిళ
- తల్లిదండ్రులు ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించిన భువనేశ్వరి
- గ్రామంలో తన బాల్య స్మృతులను నెమరు వేసుకున్న భువనేశ్వరి....
- గ్రామంలో అభివృద్ధి పనులకు సహకారం అందిస్తా.....



**పామర్రు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ నారా భువనేశ్వరి శుక్రవారం మండల పరిధిలోని నిమ్మకూరు గ్రామంలో పర్యటించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. తొలుత జాతీయ రహదారి వద్ద గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర భూగర్భ, గనుల శాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పామర్రు శాసనసభ్యులు వరల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి తదితర నాయకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు బసవతారకం కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన గ్రామ ఆడపడుచు అయిన భువనేశ్వరికి గ్రామ మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శ్రీ వెంకటే శ్వర

మిగతా 2లో

# కొండపల్లి దర్గా ఉత్సవాలకు పూర్తి భద్రత ఏర్పాట్లు



**కొండపల్లి మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిది, కొండపల్లి పట్టణ పరిధిలో ఈ నెల 29 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించు హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా 429వ ఉరుసు మహోత్సవ కార్యక్రమం సందర్బంగా అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో కొండపల్లి, పరిసర ప్రాంతాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర అధికారులతో కలిసి పరిశీలిచారు. ఈ నేపథ్యంలో ముందుగా నగర పోలీస్ కమీషనర్

మిగతా 2లో...

# పాలనలోనూ, సేవల్లోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్





(మొదటిపేజీ తరువాయి)

తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. గత డీఆర్సీ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన వివిధ అంశాలపై తీసుకున్న చర్యలపై చర్చించారు. ఎన్ని అంశాలు పరిష్కారమయ్యాయి? వివిధ దశల్లో ఉన్నవి ఎన్ని? సమాచారాన్ని విశ్లేషించి ప్రతి అంశానికీ కచ్చితమైన పరిష్కారం లభించేలా కార్యాచరణకు మంత్రి దిశానిర్దేశం చేశారు. పరిశ్రమలు, వైద్య ఆరోగ్యం, రహదారులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, శాంతిభద్రతలు, పోలీస్ కమిషనరేట్ అమలుచేస్తున్న వినూత్న కార్యక్రమాలు, జీవో నెం.30 అమలు, పీఎం సూర్యఘర్ తదితరాలపై సమావేశంలో చర్చించారు. రెవెన్యూ సేవలు, సమస్యల పరిష్కారానికి సంబంధించిన దరఖాస్తుల సత్వర పరిష్కారం, రహదారుల పనుల్లో వేగవంతం, విజయవాడ రూరల్ పరిధిలో సురక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల కట్టడి, ఎ.కొండూరు కిడ్నీ వ్యాధిగ్రస్థులకు అందిస్తున్న సేవలు తదితరాలకు సంబంధించి గౌరవ ప్రజాప్రతినిధులు వివిధ అంశాలను సమావేశం దృష్టికి తీసుకురాగా అధికారులు వివరణ ఇచ్చారు. ఆయా అంశాల కార్యాచరణకు మంత్రి సూచనలు చేశారు. శాసనభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).. రెవెన్యూ సేవల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. సమావేశం అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. గత సమావేశంలో గౌరవ ప్రజాప్రతినిధులు లేవనెత్తిన 61 అంశాలకు సంబంధించి 11 అంశాల పరిష్కారం పూర్తయిందని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. టెండర్ల ప్రక్రియతో పాటు డీపీఆర్‌ల సత్వర రూపకల్పనపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. 2023-24లో తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యం రూ. 4,17,412 అని, ఇదేవిధంగా జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) 2024-25లో రూ. 94,561 కోట్లు కాగా 2025-26 లక్ష్యం రూ. 1,12,148 కోట్లు అని.. జిల్లా ఈ రెండు అంశాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి దిశగా పయనిస్తోందని వివరించారు. రాష్ట్ర పథకాలతో పాటు కేంద్ర ప్రాయోజిత పథకాల అమల్లోనూ అభివృద్ధి కార్యక్రమాల్లోనూ జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. విద్యుత్ వినియోగదారులను ఉత్పత్తిదారులను చేసే పీఎం సూర్యఘర్‌పైనా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

**ప్రతి మండలంలోనూ చిన్న పారిశ్రామిక పార్కులు:** ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పనకు, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు ప్రతి మండలంలోనూ చిన్న పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు చొరవచూపుతున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 2025-26కు సంబంధించి జిల్లాలో 1,600 ఎంఎస్ఎంఈ యూనిట్ల రిజిస్ట్రేషన్‌ను లక్ష్యంగా నిర్దేశించుకోగా నవంబర్ 25 నాటికి 1,121 (70.06 శాతం) పూర్తయ్యాయన్నారు. ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణంతో పాటు డిజిటల్ రికార్డుల అనుసంధానంతో వ్యక్తి కేంద్రీకృత ఆరోగ్య సేవల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పీఎం అభిమ్, ఆర్‌బీఎస్‌కే తదితరాల అమల్లోనూ ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు పేర్కొన్నారు. గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాను అన్ని విధాలా ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. క్రమం తప్పకుండా డీఆర్సీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులు నమోదైనప్పటికీ ఒక్క మరణం కూడా సంభవించకుండా సమర్థవంతమైన వైద్య సేవలతో కృషిచేశామన్నారు. ఎ.కొండూరులో ప్రతివారం నెఫ్రాలజిస్టు వైద్య సేవలను అందిస్తున్నామని, ఇందుకు సంబంధించి గిరిజన తండాల్లో టాంటాం కూడా వేయిస్తున్నామని తెలిపారు. కృష్ణాజలాల పంపిణీపై ట్రయల్ రన్ జరుగుతోందని.. త్వరలోనే పూర్తిస్థాయిలో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అదనపు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. సమస్య మూలాలను గుర్తించేందుకు ఐసీఎంఆర్ టీమ్ కోసం లేఖ రాశామన్నారు. ఈ-ఆఫీస్ దస్త్రాల కారణంగా దస్త్రాల పరిష్కార స్థాయిని తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. డీఆర్సీ సమావేశంలో గౌరవ ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రతి అంశాన్నీ క్షుణ్నంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ వాణిజ్య బ్యాంకులు ఇస్తున్న వివిధ రకాల రుణాలను కేడీసీసీ ద్వారా కూడా ఇచ్చేందుకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 425 సహకార సంఘాలు, సభ్యులను కూడా సౌరవిద్యుత్ వ్యవస్థకు అనుసంధానించేలా కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సారవంతమైన భూములున్నాయని.. ఇరిగేషన్ శాఖ సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ప్రగతికి దృష్టిసారించాల్సిన అవసరమైందన్నారు.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న వినూత్న చర్యలను డీసీపీ కేజీవీ సరిత వివరించారు. వయోవృద్ధులకు ఓటీపీ మోసాలతో పాటు డిజిటల్ అరెస్టులపైనా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అస్త్రం యాప్‌తో ట్రాఫిక్ నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా రెండు కోట్ల పరిహారాన్ని అందజేయడం జరిగిందన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు వినూత్న కార్యాచరణతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, ఆర్డీవోలు కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మకూరులో నారా భువనేశ్వరి పర్యటన



(మొదటిపేజీ తరువాయి)

స్వామి దేవాలయానికి రాగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆమెతో ప్రత్యేక పూజలు చేయించి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆరు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను ఆమె భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో ఆమె తన బాల్య స్మృతులను పంచుకున్నారు. విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలని కోరారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమరీ అని పేర్కొంటూ ఇది మా తాత లక్ష్మయ్య ఊరు అని, చిన్నపుడు సెలవులు వస్తే అమ్మ తమను నిమ్మకూరు పంపించేదన్నారు. వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని, ఇక్కడ తమ సోదరి శారద ఉండేదని, ఆర్టీసీ బస్ లో పామర్రు సినిమాకు వెళ్ళేవాళ్ళమని బాల్యస్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం కాలం మారిందని, ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారన్నారు. బాలికలు తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే



ఈ సందర్భంగా భువనేశ్వరి హామీ ఇచ్చారు. ముందుగా గురుకుల పాఠశాల ప్రాంగణంలో 3.50కోట్ల రూపాయల వ్యయంతో పూర్వ విద్యార్థుల విరాళాలతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని భువనేశ్వరి ప్రారంభించారు. చివరగా గ్రామంలోని శివాలయంలో పూజలతో ఆమె పర్యటన ముగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమ్మకూరు రావడం చాలా సంతోషంగా

పనే రేపటి మీ జీవితానికి దారి చూపుతుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పెద్ద పెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని, అన్నీ ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. తమ తండ్రి ఎన్టీఆర్ ఇంటింటికి తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని, తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్ట ఫలితమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని, చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ప్రజలు ఎన్నుకున్నారన్నారు. చదువుకునే పిల్లలకు 15వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తోందని, రాష్ట్రంలో 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని, ఇందుకోసం 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామని, తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈరోజు ఇక్కడికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని ఉందన్నారు. ఊరిలోకి రాగానే తాత, నాయనమ్మ, నాన్నను తలుచుకున్నానని తెలిపారు. నిమ్మకూరు గ్రామ ప్రజలు ఎప్పుడూ సంతోషంగా ఉండాలనీ కోరుకుంటున్నానని. నేటి తన పర్యటనలో వారికి ఏం అవసరమో అడిగి తెలుసుకున్నానన్నారు. పాఠశాల, దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరారని తెలిపారు. గ్రామంలోని ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భువనేశ్వరి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని కుదరవల్లి నరసయ్య చంద్రబాబు - భువనేశ్వరిల చిత్రపటాన్ని ఆమెకు బహుకరించారు. ఈ ఫోటోను చూసి భువనేశ్వరి మురిసిపోయి ఆయనకు అభినందనలు తెలిపారు. నారా భువనేశ్వరి పర్యటనలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరిపల్లి గణేష్, గ్రామ సర్పంచ్ పడమటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు నందమూరి శివరామకృష్ణ, కుదరవల్లి రఘురామయ్య, అనగాని మురళీకృష్ణ, పామర్రు మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జున్ను శోభన్ బాబు, దోనేపూడి శివరామయ్య, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండపల్లి దర్గా ఉత్సవాలకు పూర్తి భద్రత ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)



ఎస్.వి.రాజ శేఖర బాబు దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం కొండపల్లి, పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అదికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలను అంధించారు. పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. గంధం సమర్పించే సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా బందోబస్తు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్, పశ్చిమ జోన్ ఏ.డి.సి.పి. గుణ్ణం రామకృష్ణ, పశ్చిమ ఏ.సి.పి. దుర్గారావు, ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో కేటీఎం 160 డ్యూక్ టెస్ట్ రైడ్



### కేటీఎం నిపుణుల పర్యవేక్షణలో కేటీఎం 160 డ్యూక్ డ్రైవింగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రీమియం మోటార్‌సైకిల్‌గా పేరుగాంచిన రేసింగ్ బైక్ బ్రాండ్ అయిన కేటీఎం 160 డ్యూక్ బైక్ టెస్ట్ రైడ్ చేసే అవకాశాన్ని విజయవాడ నగర వాసులకు కల్పిస్తున్నట్టు బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రొ బైకింగ్ హెడ్ మానిక్ నాంగియా తెలిపారు. ఈ మేరకు తాము తాజాగా రూపొందించిన కెటిఎమ్ ఆరెంజ్ ఎక్స్ పీ – 160 ను తమ రైడింగ్ నిపుణుల పర్యవేక్షణలో విజయవాడ లోని ఆసక్తి కలవారు ఎవరైనా ఇది కేటీఎం 160 డ్యూక్ ను నడిపి చూడవచ్చని చెప్పారు. రైడింగ్ ప్రియులు అనుభవించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన, ట్రాక్ ఫస్ట్ అనుభవం. ఈ మోటార్ సైకిల్‌ను అనుభూతి చెందడానికి ఒక నవ మార్గంగా రూపొందించబడిన ఆరెంజ్ ఎక్స్ పి – 160 కేటీఎం నిపుణుల మార్గదర్శకత్వంలో ఎవరైనా సరే 160 డ్యూక్ బైక్‌ను సరైన ట్రాక్‌పై టెస్ట్ రైడ్ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం పుణెలో నవంబర్ 29, 2025న ప్రారంభమైందని, భారతదేశం అంతటా 40 కి పైగా పట్టణాలకు విస్తరించనుందన్నారు. ఇది మీ నగరానికి రేపు విజయవాడ వస్తుంది. ఇది దేశంలో కేటీఎం చేపట్టిన అతిపెద్ద అనుభవపూర్వక కార్యక్రమాలలో ఒకటిగా నిలవనుందన్నారు. ముఖ్య నగరాల్లోని గో కార్ట్ ట్రాక్‌లపై నిర్వహించబడుతున్న ఆరెంజ్ ఎక్స్ పీ -160, కేటీఎం 160 డ్యూక్ తన అత్యుత్తమ పనితీరును కనబరిచే ట్రాక్‌పైనే బైక్‌ను ప్రదర్శిస్తుందన్నారు. ఇది రైడర్‌లకు సురక్షితమైన, నియంత్రిత, లీనమయ్యే 'రైడ్ & లెర్న్' వాతావరణాన్ని అందిస్తుందని, సాధారణ రోడ్లపై ఎన్నడూ తెలుసుకోలేని విధంగా రేసింగ్ మోటార్‌సైకిల్ యొక్క అంతర్గత నిర్మాణాన్ని ఇది తెలియజేస్తుందన్నారు. స్వచ్ఛమైన కేటీఎం ఇంజనీరింగ్‌తో కేటీఎం 160 డ్యూక్ తేలికపాటి 164.2 సిసి సింగిల్ సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్ తో పనిచేస్తుందన్నారు. ఇది క్లాస్ లీడింగ్ అయిన 19 పీ ఎస్ శక్తిని, 15.5 ఎన్ ఎం టార్క్‌ను అందిస్తుందని, 160 ప్లాట్‌ఫారమ్ స్వచ్ఛమైన పనితీరు ఇంజనీరింగ్‌పై కేటీఎం యొక్క ముఖ్య దృష్టిని కొనసాగిస్తుందన్నారు. కొనుగోలు చేసే మొదటి మోటార్‌సైకిల్ అయినా లేదా అప్‌గ్రేడ్ అయినా, డ్యూక్ 160 అనేది తప్పక అనుభూతి చెందవలసిన అనుభవం అని, ఇందులో ఇప్పుడు 160సిసి నుండి 400సిసి వరకు నాలుగు మోటార్‌సైకిళ్లు ఉన్నాయని తెలిపారు.

## సిఈఎస్‌లో తదుపరి దశ ఏఐ గృహోపకరణాలను ఆవిష్కరించనున్న శాంసంగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** 2026కు సంబంధించి తమ 'డివైస్ ఎక్స్‌పీరియన్స్ డివిజన్ 'దార్శనికతను, ఏఐ ఆధారిత కొత్త కస్టమర్ అనుభవాలను ఆవిష్కరించడానికి శాంసంగ్ సిద్ధమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ, గృహోపకరణాల ఎగ్జిబిషన్ అయిన 'సిఈఎస్' వేదికగా వీటిని పరిచయం చేయనుంది. శాంసంగ్ సౌత్ వెస్ట్ ఏషియా ప్రెసిడెంట్, సీఈఓ జె.బి. పార్క్ మాట్లాడుతూ, "శాంసంగ్ ఏఐ అ ప్లయన్సెస్ మరో కీలక మలుపు తీసుకుంటున్నాయి. వినియోగదారుల రో జువారీ జీవితాలను మరింత లోతుగా అర్థం చేసుకుంటూ, దైనందిన జీవన విలువను గణనీయంగా పెంచే విభిన్నమైన అనుభవాలను ఇవి అందిస్తు న్నాయి. ఈ తదుపరి దశను ప్రపంచంలోనే అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రాని క్స్, ఐటీ ఎగ్జిబిషన్ అయిన సిఈఎస్ 2026లో ఆవిష్కరిస్తాము. అలాగే జన వరి 4న లాస్ వెగాస్‌లో జరిగే 'ది ఫస్ట్ లుక్' ఈవెంట్‌లో టీవీల విభాగం లోనూ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతాము" అని అన్నారు.

## జూదం ఆడుతున్న నలుగురు అరెస్ట్



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెరిసేపల్లి గ్రామ శివారు కాలువ గట్టుపై పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. పామర్రు సిఐ వి.శుభాకర్, ట్రైనింగ్ ఉమెన్ ఎస్.ఐ ఎల్.సత్య కళ, సిబ్బందితో కలసి శుక్రవారం సాయంత్రం తమకు సమాచారం రాగా దాడి చేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులతో పాటు వారి వద్ద నుండి 9,600 రూపాయలు, 52 పేక ముక్కలు, 10 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ పాఠశాలలో విజయవాడ.ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్యనేత్రాలయం (తాడిగడప) సాంకేతిక సిబ్బంది శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు కండ్లజోడులకు సిఫారసు చేశారు. ఎల్వీ ప్రసాద్ నేత్రాలయం నిర్వహించిన కంటి వైద్య పరీక్షల్లో భాగంగా పాఠశాలల్లోని 203 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి వైద్య సేవా శిబిరంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జె. కవిత పర్యవేక్షించగా ఆప్తమాలిస్టులు మౌనిక, సాస్వతి, ఇర్ఫాన్, ఫీల్డ్‌అసిస్టెంట్ షేక్ అయేషా వైద్య సేవలు అందించారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవ వేడుకలు



**మొవ్వ మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నూరు సం.లు ముగించుకొని శుక్రవారం 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సిపిఐ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. శుక్రవారం కూచిపూడి- పెదపూడి సెంటర్లో గల కాంచన రావు సిపిఐ కార్యాలయంలో పామర్రు నియోజకవర్గ సమితి సహాయ కార్యదర్శి కోసూరు వెంకట అప్పారావు పతాకాన్ని ఎగురవేశారు. అలాగే కూచిపూడి సెంటర్లో నియోజకవర్గసమితికార్యదర్శి చెరుకు శ్రీనివా సరావు అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమితి కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, జిల్లా చేనేత కార్మికసంఘఅధ్యక్షులు కోదాడ నారాయణ రావు, శాఖ కార్యదర్శులు నందం వెంకటేశ్వరరావు (కాజ), కొండా నాగేశ్వరరావు (కూచిపూడి), సభ్యులుమోదుగుమూడి సద్గుణ రావు, కోడూరు రామ్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

### బల్లిపర్రు, జక్కులనెక్కలం గ్రామాల్లో

## రీసర్వే గ్రామ సభలు



**గన్నవరం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టులో భాగంగా గన్నవరం మండల పరిధి లోని బల్లిపర్రు, జక్కులనెక్కలం గ్రామాలలో రీసర్వే గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కార్యాలయం వెల్లడించింది. బల్లిపర్రు గ్రామంలో ఈ నెల 27 న ఉదయం 11.00 గంటలకు గ్రామ సెంటర్‌లోని సి ఎస్ ఐ చర్చి సమీపంలో రీసర్వే గ్రామ సభ నిర్వహించనున్నారు. అలాగే జక్కులనెక్కలం గ్రామంలో ఈ నెల 29న ఉదయం 11.00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ జరగనుంది. ఈ రీసర్వే కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం రెండు ప్రత్యేక సర్వే బృందాలను నియమించింది. ఈ బృందాలు ఆధునిక పరికరాలు అయిన రోవర్స్, కార్స్ నెట్‌వర్క్ సహాయంతో భూముల కొలతలు చేసి, ఖచ్చితమైన సరిహద్దులను నిర్ణయించి రికార్డులు తయారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి రైతు తమ భూమికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకం, భూమి దస్తావేజులు, ఆధార్ కార్డు జిరాక్సో సర్వే బృందాల ఎదుట హాజరై భూమి హద్దులను చూపించి సర్వే ప్రక్రియకు సహకరించాలని సూచించారు. కౌలు రైతులు ఈ సమాచారాన్ని సంబంధిత పట్టాదారు రైతులకు తెలియజేసి అవసరమైన పత్రాలు సర్వే బృందాలకు అందేలా చూడాలని కోరారు. రీసర్వే ద్వారా భూములకు ఖచ్చితమైన విస్తీర్ణ నిర్ధారణ, స్పష్టమైన మ్యాప్, నవీకరించిన పట్టాదారు పాసు పుస్తకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించడంతో పాటు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సరిహద్దుల స్థిరీకరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మార్పీఎస్ మండల సమావేశం



**మైలవరం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఎంఆర్పీఎస్ ఎంఎస్పీ మండల సమావేశం శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోట బెనర్జీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన గ్రామ కమిటీలు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో కమిటీలు పూర్తి చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించి ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్లు రిజర్వేషన్లు సాధించుకున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టులో రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోమని రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేశాయన్నారు. ఆత్మగౌరవ ఉద్యమాన్ని దళితులకు ఎక్కడ దాడులు జరిగిన అన్యాయం జరిగిన ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె రామారావు, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు పి ఏసురత్నం, ఎమ్మార్పీఎస్ మైలవరం టౌన్ అధ్యక్షులు ఏసు,ఎం ఎస్ పి మైలవరం అధ్యక్షుడు పి రాంబాబు, సుందరం, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంకొల్లు జమలయ్య,స్టూడెంట్ ఫెడరేషన్ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ కొంగలు ప్రేమ్ కుమార్, యోహాన్, ఎస్ బాబురావు, సన్నీ, శ్రీను పలువురు పాల్గొన్నారు.

## ఏపీ జట్టు తరపున జాతీయ స్థాయి పోటీల్లో దిలీప్, సందీప్ ప్రాతినిధ్యం



**గన్నవరం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు గన్నవరం మండలం చనుపల్లెవారి గూడెం కు చెందిన వేల్పుల దిలీప్, వేల్పుల సందీప్ ఎంపికైనారు. ఈ మేరకు రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం అధ్యక్షులు ఆర్. డి ప్రసాద్ శుక్రవారం పత్రికలకు తెలిపారు. వేల్పుల గోపి, కృష్ణమ్మ దంపతుల కుమారులు అయిన సోదరులు దిలీప్, సందీప్ లు జనవరి 19 నుండి 22 వరకు నాగపూర్ లో జరుగనున్న జాతీయ స్థాయి సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ప్రసాద్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు దిలీప్, సందీప్ ఎంపికైనందుకు గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు అభినందించారు.

## ఘనంగా మండలి వెంకట కృష్ణ రావు శతజయంతి ఉత్సవాలు



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం మాచవరం వంతెన సెంటర్లో మండలి వెంకట కృష్ణ రావు శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యాసం చిట్టిబాబు, గుడివాడ శివరాం, చందన నరసింహారావు, మండలి వెంకటకృష్ణారావుకి వంగవీటి మోహనరంగా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది కూటమి నాయకులు మండల అభిమానులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు వైఎస్సార్సీపీ యూత్ ఆధ్వర్యంలో రంగా వర్ధంతి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 26 :** మండలంలోని గుడ్లవల్లేరు గ్రామంలో వైఎస్సార్ బ్రిడ్జి పై స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసిన గుడ్లవల్లేరు వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకులు ఘన నివాళులు అర్పించారు. కులం మతం చూడకుండా పేదల హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తిగా ప్రజల గుండెల్లో రంగ స్థానం నేటికీ పదిలమని, రంగా ఆశయాలకు అనుగుణంగానే రాజకీయంగా ముందుకు వెళ్తామని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గుడ్లవల్లేరు మండలం యువజన విభాగం అధ్యక్షుడు గుదే రవి, కృష్ణా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిరియాల బాబు రాజేంద్ర ప్రసాద్‌లు వంగవీటి రంగా చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించి జోహార్ వంగవీటి మోహనరంగా అంటూ నినాదాలు చేశారు.

బడుగు బలహీన వర్గాల ప్రజా సమస్యల పరిష్కారానికి వంగవీటి మోహన రంగా కృషి చేశారని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రంగాని ఆరాధించడం సంతోషంగా ఉందన్నారు. పేదల కోసమే రంగా పనిచేశారని అందుకే ప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోయారని పేర్కొన్నారు పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రంగా ప్రజల మనిషి, పేదల నాయకుడని కొనియాడారు. రంగా అభిమానులు అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని, ఓట్ల కోసం సిగ్గులేని రాజకీయాలు చేసే వ్యక్తులకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రంగా ఆశయాలకు అనుగుణంగా, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా ఎంతో కృషి చేశారని, రంగా చూపిన మార్గాలే మాకు ఆదర్శప్రాయమని కొడాలి నాని ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ముందుకు సాగుతామని గుడ్లవల్లేరు వైఎస్సార్సీపీ నాయకులు సీరం రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఐటీ విభాగం అధ్యక్షుడు కుందేటి ఫణి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కుంచపర్తి సాయి, ముత్తిరెడ్డి చంద్రశేఖర్, కొడాలి సుధాకర్, మద్దాల గణేష్‌లు, రంగా అభిమానులు కొడాలి నాని అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



### టి కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో

## వి.ఎం రంగా వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**నాగాయలంక డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం టీ. కొత్తపాలెం గ్రామపంచాయతీ పరిధిలో వంగవీటి మోహనరంగా విగ్రహానికి గ్రామ ప్రముఖులు స్వర్గీయ విఎంరంగా 37 వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి మల్లికార్జున్ రావు చిన్నబాబు మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్ టీ కొత్తపాలెం గ్రామ వాస్తవ్యలు ముమ్మారెడ్డి సురేష్ మెండు శంకర్ చిట్టిబాబు మెండు లక్ష్మణరావు స్థానిక నాయకులు విచ్చేసి రంగా ఆశయాలను కొనియాడి పేద ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అనే నినాదాలతో జేజేలు కొడుతూ కార్యక్రమాన్ని జయప్రదం చేసి అనంతరం పేద ప్రజలకు అనునిత్యం,అందుబాటులో ఉంటామని రంగా ఆశయాలకు గుణంగా పనిచేస్తామని, కోటి మీ ప్రభుత్వానికి మంచి పేరుతీసుకువచ్చే కార్యక్రమాలు చేస్తామని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

### వంగవీటి రంగా జీవితం అందరికీ ఆదర్శప్రాయం..!

#### 50 ఎస్టీ కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ



**కోడూరు మేజర్ న్యూస్:** దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, ప్రజల పోరాటమే తన పోరాటం అని నమ్మిన వ్యక్తి రంగా అని, భౌతికంగా చనిపోయిన పేదవాళ్లు చేసే బ్రతి పోరాటంలో రంగా ఎప్పుడు బ్రతికే ఉంటారని, కాపు సంఘ నాయకులు పేర్కొన్నారు. శనివారం వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని కోడూరు మండల కాపు సేనా అధ్యక్షులు నాగం రఘు ఆధ్వర్యంలో కోడూరు, ఉల్లిపాలెం ప్రధాన సెంటర్లో ఉన్న రంగా విగ్రహాలకు వివిధ పార్టీలకు చెందిన కాపు సంఘ నాయకులు, రంగా అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కోడూరు సొంత మార్కెట్, ఉల్లి పాలెం కరకట్ట పై నివసించే 50 నిరుపేద యానాదులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుల మత రాజకీయాలకతీతంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మోహనరంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రంగా అభిమానులు పాల్గొన్నారు.





## వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**నాగాయలంక డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** మాజీ విజయవాడ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతిసందర్భంగా నాగాయలంక గ్రామంలో ఏటి మొగ బస్ స్టాప్ వద్ద డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి.మల్లికార్జునరావు (చిన్న బాబు) ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కులమతాలకతీతంగా వర్గ విభేదాలు లేకుండా స్వర్గీయ వంగవీటి మోహన్రంగా 37వ వర్ధంతి కార్యక్రమానికి ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఆ మహానుభావుడు ఆశయాలలో ప్రతి ఒక్కరూ, ప్రయాణించాలని సేవా మార్గంలో ప్రజాసేవ చేయాలని ఆ మహానుభావుని కలలను నెరవేర్చాలని ప్రతి ఒక్కరూ తమవంతుగా ప్రజాసేవ కార్యక్రమాలు చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా, (కలిసి ఉంటే కలదు సుఖం కలషించుట కలదు నష్టం)అనే భావనతో కుల మతాలకతీతంగా ప్రజాసేవ చేస్తామని ఈ కార్యక్రమం సందర్భంగా విచ్చేసిన కూటమి నాయకులు వంగవీటి మోహన రంగా అభిమానులు పెద్దలు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేమాల బాబురావు మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ ఉప్పల.ప్రసాద్ పేర్ల భీమేశ్వరరావు మాదివాడ అర్జునరావు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడివాక శివాజీ నంగేగడ్డ గ్రామ నివాసి సనకా శేషు మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి.బోసు చందన. సుబ్బారావు మెండు శంకర్ చిట్టిబాబు ముమ్మారెడ్డి.రాజశేఖర్ నాగార్జున కూటమి పెద్దలు నాయకులు విచ్చేసి శ్రద్ధాంజలి ఘటించి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## స్పందన కేంద్రంలో వంగవీటి రంగా వర్ధంతికి ఘన నివాళులు



**గన్నవరం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా (రంగన్న) 37వ వర్ధంతి దినోత్సవాన్ని గన్నవరం మండలం దావాజిగూడెం గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాధారంగా మిత్రమండలి గన్నవరం నియోజకవర్గం అధ్యక్షులు పాటిమల్ల వెంకటేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ వంగవీటి రంగా చిత్ర పటానికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, రాధారంగా మిత్రమండలి అధ్యక్షులు పాటిమల్ల వెంకటేశ్వరరావు తదితరులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాటిమల్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుల, మత, రాజకీయ, ప్రాంత భేదాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ స్వర్గీయ వంగవీటి మోహనరంగా ఎల్లప్పుడూ అండగా నిలిచారని కొనియాడారు. రంగా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాధారంగా మిత్రమండలి నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. అనంతరం స్పందన మానసిక వికాస కేంద్రంలో ఉన్న బాలలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ రజిత వెంకట్, బుదాల నెహ్రూ, పాటిమల్ల ప్రశాంత్, గోపి తదితరులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## అవుతు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రంగా 37 వ వర్ధంతి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్థానిక 58 డివిజన్లో అవుతు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రంగా 37 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాజారెడ్డి, అశోక్, వసంత్, కరీముల్లా, ఫైజుల్ల, గుండాల శ్రీను, గబ్రేలు, రాజబాబు, పురుషోత్తం పాల్గొన్నారు.

### విస్సన్నపేటలో..



విస్సన్నపేట మేజర్ న్యూస్ : వంగవీటి మోహనరంగా వర్ధంతి ని కులాలకు అతితంగా భారీగా నిర్వహించిన వైస్సార్సీపీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట లో వంగవీటి మోహనరంగా వర్ధంతి ని లాయర్ సిరసాని ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమం లో వంగవీటి మోహనరంగా చేసిన మంచి పనుల గురించి ముందుగా ఆయన పోరాటం గురించి ముంగా జయరాజు మాస్టారు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఒలేటి దుర్గారావు,ఎంపీపీ గద్దల మల్లయ్య,సీనియర్ నాయకులు గొర్రె లాజర్, అనసాని లాలయ్య, దస్తగిరి, జాఫర్ బాబా, షేక్ బాజీ, కోపల్లి జయకర్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా వంగవీటి మోహన్ రంగ వర్ధంతి



**మైలవరం, మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక వంగవీటి మోహన రంగ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### చల్లపల్లి పడమరవీధిలో...



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** దివంగత కాంగ్రెస్ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా వర్ధంతిని శుక్రవారం చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. పడమరవీధిలోని రంగా విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీం ఘోరి, బీజేపీ మండల అధ్యక్షుడు అడపా రవిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రావి రాజేశ్వరరావు, తుటారం ప్రసాద్, షేక్ సిలార్, గోవాడ రాము, గోళ్ల ప్రసాద్, రాయవరపు నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

### పేదల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిన

# మహనీయుడు వంగవీటి మోహన రంగా



### ఎమ్మెల్యే కుమార్ రాజా

పామర్రు మేజర్ న్యూస్ : పేదల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు టౌన్ లోని తోటలో శుక్రవారం జరిగిన మోహనరంగా వర్ధంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా పేదల గుండెల్లో గూడు కట్టుకున్న చిరస్మరణీయుడని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతూ అందులో భాగంగా ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు. రంగా ఆశయ సాధనకు అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ముందుగా మోహన్ రంగ విగ్రహానికి ఎమ్మెల్యే కుమార్ రాజా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జున్ను శోభన్ బాబు, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సనకా కిరణ్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండపాక శంకర్ బాబు, రాధా రంగా మిత్రమండలి ఆర్గనైజర్ తాడిశెట్టి సాంబశివరావు, అల్లంశెట్టి సురేష్, తాడిశెట్టి మధుశేఖర్, అంజిబాబు, పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, వంగవీటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



### నున్న వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో..

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో శుక్రవారం ఉదయం నున్న హైస్కూల్ ఎదురుగా ఉన్న వంగవీటి మోహనరంగా వర్ధంతినీ వైఎస్ఆర్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి జై రంగా జై జై రంగా అంటూ నినాదాలు చేసి రంగా మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొంతు సరోజినీ, సాంబి రెడ్డి, మాజీ ఎం పి పి యర్రా రెడ్డి నాగిరెడ్డి,గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు భీమవరపు ముత్తారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, దండు సుబ్రహ్మణ్యం రాజు,యుగంధర్, పాములు,జీతం శ్రీను, పుల్లారెడ్డి, శేషు, అంగజాల హనుమాన్, గాజులపల్లి శివ,నాగు, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి,గడ్డం కుమార్,రమేష్ పాల్గొన్నారు.

## కోడూరుపాడులో ఘన నివాళులు, సేవా త్యాగాలకు అభిమానుల స్మరణ



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** దివంగత ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతిని కోడూరుపాడులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన రంగా అభిమానులు పుష్పాంజలులు సమర్పించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, రిక్షాటాక్సీఆటో కార్మికులకు అండగా నిలబడి, వారి కోసం జీవితాన్ని అంకితం చేసిన నేత వంగవీటి రంగా ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని వారు స్మరించారు. రంగా ఆలోచనలు, ఆయన ప్రజాసేవకు చేసిన పోరాటం యువతకు ప్రేరణ అని అభిమానులు అభిప్రాయపడ్డారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా వర్ధంతిని నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు శివ, గరికపాటి వెంకన్న, కొండపల్లి వెంకన్న, చందు శ్రీనివాసరావు, కోడేబోయిన బాబి, ఇరదల నాగు, ఆళ్ల బాలకృష్ణ, ఆళ్ల భాను, చలాదినరసయ్య, చందు రాజా తదితర రంగా అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

### కాపు సేవా సమితి ఆధ్వర్యంలో...



**గుడ్లవల్లేరు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా గుడ్లవల్లేరు కాపు సేవా సమితి నాయకులు గుడ్లవల్లేరు బ్రిడ్జి పై రంగవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిరుపేదవృద్ధులకు దుస్తులు, అన్నం పాకెట్లు పంచారు. కార్యక్రమంలో మిరియాల రాజేంద్ర ప్రసాద్, కోటప్రోలు నాగు, సింగంశెట్టి ఆదినారాయణ, శాయన దుర్గ, శీరం రమేష్, ఎన్. పెద్దిరాజు, మురళి, కోటప్రోలు బాబూరావు, కొమ్మనబోయిన శంకర్, తదితర కాపు సమితి నాయకులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగ విగ్రహాల వద్ద నివాళులు అర్పించిన కైలే



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మంటాడ, వేల్పూరు గ్రామాలలోని వంగవీటి మోహన రంగ విగ్రహాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ఆయన రంగా విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఉన్న రంగా తన ఆశయాల సాధన కోసం ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. అటువంటి మహనీయుని ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

## పామర్రు వైసీపీ కార్యాలయంలో రంగా వర్ధంతి వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వంగవీటి మోహన్ రంగా 37 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పోరాట యోధుడు వంగవీటి మోహన్ రంగా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగా 37వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కూటమి శ్రేణులు



**కొండపల్లి మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం,జనసేన,బీజేపీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కొండపల్లి, బిబికాలని వద్ద గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరిమికొండ బాలాజీరావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్, బసవ ఉమామహేశ్వర రావు, మైలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రకాష్, దొడ్డాకుల వెంకటేశ్వర రావు,కుమ్మరి శ్రీనివాసరావు, మేడ శ్రీనివాస రావు,చెరుకుమల్లి సురేష్, కో ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని, మాబు సుభాని, జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, సొసైటీ డైరెక్టర్ రాగ జమలయ్య, కంపా కోటేశ్వరరావు, మేడ ప్రభాకర్, బయ్యా రామోజీ,జాన్ బాబు,డొక్కుమాల సుధీర్ బాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కృష్ణకుమారి ఆధ్వర్యంలో కార్మికులకు వస్త్రదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఖ్యాతి పొందిన విజ యవాడ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఆసుపత్రి డైరెక్టర్, జనసేన పార్టీ నాయకురాలు బచ్చు కృష్ణకుమారి ఆధ్వర్యంలో వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ నాయకుడు మండలి వెంకట్రామ్ విచ్చేసి ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందికి, ఇతర సిబ్బంది మొత్తం 21మందికి కృష్ణకుమారి ఆర్థిక సౌజన్యము రూ. 10వేలు వ్యయంతో నూతన వస్త్రాలు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, శ్రీ లంకమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, టీడీపీ మండల నాయకులు బండే రాఘవ, దేవస్థానం డైరెక్టర్లు అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మత్తి శివపార్వతి, మాజీ ఉప సర్పంచ్ అడపా శ్రీను, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ శైలేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** వంగవీటి రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం రాధ - రంగ మిత్ర మండలి నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా రంగా వర్ధంతి వేడుకలు ఈ కార్యక్రమంలో రంగా చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ రంగా జీవితం అందరికి ఆదర్శప్రాయమని బడుగు బలహీన వర్గాలు ఇళ్ల పట్టాల కోసం పోరాటం చేస్తుంటే తనను అత్యంత క్రూరంగా చంపారని సూర్య చంద్రులు ఉన్నంతకాలం వంగవీటి రంగా ప్రజల మనిషిగా గుర్తుంటారని రంగా ఆశయాలు అందరూ పాటించాలని ఆయన కోరారు. అమ్మిశెట్టి వాసు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూభౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవా కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని ప్రజలు మర్చిపోలేదని ప్రతి సంవత్సరం రాధా రంగా మిత్ర మండలి దేవబత్తుల నాగబాబు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేయడం ఆయన ఆశయాలు ముందు తీసుకెళ్లడం నాగబాబు తోడుపడుతున్నారని ఆయన కొనియాడారు. ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బోలియాశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ పేదవాళ్ళు చేసే ప్రతి పోరాటంలో రంగా ఎప్పుడు బ్రతికే ఉంటాడురంగ ఆశయాల కోసం సిద్ధాంతాల కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన అన్నారు. తదనంతరం రాధా రంగ మిత్రమండలి దేవబత్తుల నాగబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 500 మందికి చీరలు, లుంగీలు, పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్,జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి కుమారి, జనసేన సీనియర్ నాయకులు దేవాబత్తుల నాగబాబు, ఎంపిటిసి పోలిశెట్టి తేజ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా ప్రజల కష్టాలు తీర్చిన మహా నాయకుడు రంగా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కుల మతాలకు అతీతంగా ప్రజల కష్టాలు తీర్చిన మహా నాయకుడు వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీడీపీ ఆధ్వర్యంలో 30మంది గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వెంకట్రామ్ చేతులమీదుగా దుప్పట్లు అందచేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల నాయకులు బండే రాఘవ, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు, రాజశేఖరస్వామి దేవస్థానం, శ్రీ లంకమ్మ దేవస్థానాల చైర్మన్లు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), అన్నపరెడ్డి వెంకటస్వామి, టీడీపీ రాష్ట్ర బీసీ నాయకులు లకనం నాగాంజనేయులు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కనకదుర్గమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, బీజేపీ నియోజకవర్గ నాయకులు జీవీ నగరాయులు, భోగాది చంద్రశేఖర్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మండలి రామ్మోహనరావు, మాజీ ఉప సర్పంచ్ అడపా శ్రీను, నాయకులు మెగావత్ గోపి, నల్లమోతు వీరయ్య, బచ్చు మల్లికార్జునరావు, ముళ్ళపూడి శ్రీను, గుంటూరు వినయ్, చెన్ను బాబురావు, షేక్ బాబావలి, ఆకుల సీతామహాలక్ష్మి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివ పార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, కొండవీటి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కోమటి సేవలు చిరస్మరణీయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం మాజీ మాజీ శాసనసభ్యుడు, మార్క్‌ఫెడ్ చైర్మెన్ (ఏపీ) స్వర్గీయ కోమటి బాస్కరరావు మైలవరం నియోజకవర్గ అభివృద్ధికై చేసిన సేవలు చిరస్మరణీయమని కోమటి బాస్కర రావు మనవడు, ఏపీ ఎమ్ ఎస్ ఐడీసీ మాజీ డైరెక్టర్ (ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రా స్టచ్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్) అప్పసాని సందీప్ అన్నారు. బాస్కరరావు వర్ధంతి కార్యక్రమాన్ని జి.కొండూరు మండలం ఆత్కూరూ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా బాస్కరరావు విగ్రహానికి పూల మాలలు వేసి పలువురు ఘన నివాళులు అర్పించారు.. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కఠారి ఉమామహేశ్వరరావు, రామినేని వెంకటేశ్వరరావు, దొడ్డ విష్ణు, వేములకొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలో జనవరి రెండవ తేదీ నుంచీ జరిగే రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, రీసర్వే డీటీ నీలిమలు రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చల్లపల్లి గ్రామపంచాయతీ వద్ద రీసర్వే గ్రామసభ జరిగింది. ఈ సం దర్భంగా రీసర్వే డీటీ నీలిమ మాట్లాడుతూ, జనవరి రెండవ తేదీ నుంచీ గ్రామంలో రీసర్వే కార్యక్రమం జరుగుతుందనీ ఈమేరకు రైతులు తమ పొలాలకు సంబంధించిన దస్తావేజు, పాసుపుస్తకం, ఆధార్కార్డు జిరాక్సులు, మొబైల్ నంబరు, పాస్పోర్టు సైజు ఫొటోను వీఆర్వోకు అందచేయాలన్నారు. సర్వే చేసేరోజు రైతులకు ముందుగా తెలియచేసి భూమిమీదు వెళ్లి వారి హక్కుపత్రాలు చూసి గ్రౌండ్ ట్రూతింగ్ ప్రారం భిస్తారనీ, అనంతరం వారికి నోటీసులు అందచేస్తారన్నారు. చల్లపల్లి గ్రామంలో 1129.03 పూరా విస్తీర్ణంలో సాగుభూమికి సంబంధించి రీసర్వే చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పివి. మాధవేంద్రరరావు, వీఆర్వో మల్లవోలు ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా కారుమంచి దుర్గారావు



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రమేయంతో కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీం పట్నంకి చెందిన కారుమంచి దుర్గారావు కి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియామకమయ్యారు. సమయంలో కారు మంచి దుర్గారావు మాట్లాడుతూ పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలకు ఎప్పుడు ప్రాధాన్యత లభిస్తుందని మరొకసారి కార్యకర్తకు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కృషితో ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు దీంతోస్థానిక నాయకులు, పలువురు కారు మంచి దుర్గారావుకు అభినందనలు తెలిపారుకారు మంచి దుర్గారావు మొదటి నుండి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ... పార్టీ కోసం నిబద్ధతగా పనిచేశారు. గ్రామ మండల, జిల్లాలో పార్టీలోని ఎస్సీ, ఎస్టి సంక్షేమానికి తన వంతు ఖుషి చేసిన ఘనత,కారుమంచి దుర్గారావుకి చెందుతుంది అని పార్టీ పెద్దలు అన్నారు కారుమంచి దుర్గారావు మాట్లాడుతూ నేను పార్టీకి విధేయుడుగా నడుచుకుంటున్నాను నేను చదివిన చదువు బీకాం. 2013 నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేస్తున్నా. ఈరోజు పార్టీ నా కష్టాన్ని గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీకి రుణపడి ఉంటానని కారు మంచి దుర్గారావు అన్నారు ఎన్నికలలో పార్టీ విజయానికి తన వంతు కృషిచేసి అందరి మనలను పొందారు. నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో ఎన్నో కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీ పెద్దల ప్రశంసలు పొందారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ.. పార్టీ పెద్దలు, నాయకులు ఎస్సీ ఎస్టీ సామాజికప్రజలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు కారుమంచి దుర్గారావు కి శుభాకాంక్షలు తెలిపారు.



## వాడవాడలా రంగా వర్ధంతి కార్యక్రమాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా పేదలకు అండగా నిలిచిన బెజవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి కార్యక్రమాలను దివిసీమలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారు పోటాపోటీగా నిర్వహించారు. రాధా రంగా మిత్రమం డలి దివి యూనిట్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఉన్న రంగా, దామెర్ల చిన్నాబ్బాయ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపేట, మోదుమూడి, మాచవరం, వి.కొత్తపా లెం గ్రామాల లోని రంగా విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు రాధా రంగా మిత్రమండలి దివి యూనిట్ నాయకులు యాసం చిట్టిబాబు, రాయపూడి వేణు గోపాలరావు, మత్తి వెంకటేశ్వరావు కృష్ణ జిల్లా సెక్రటరీ అవనిగడ్డ ప్రకాశం, మాచవరపు ఆదినారాయణ,లింగం బాబురా వు, మొఘల్ మురాద్ బెగ్ చేతుల మీదుగా కార్యక్రమాలు ప్రారంభించగా పెద్ద ఎత్తున రాధా రంగా అభిమానులు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో రంగా వర్ధంతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పేదవాడి గుండె చప్పుడు, ప్రజా నాయకుడు, బెజవాడ పులిబిడ్డ, పేద ప్రజల ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని ప్రజా పోరాటంలో అసువులు బాసిన మహోన్నత యోధుడు, పేద ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలిచిన గొప్ప నాయకుడు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా అని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు సింహాద్రి వికాస్, సింహాద్రి వెంకటేశ్వరరావు జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

## నిడమానూరు రామనగర్ సెంటర్లో



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని నిడమానూరు గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా రామనగర్ సెంటర్లో గల రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నిడమానూరు గ్రామ సర్పంచ్ శీలం రంగారావు, పరిమి సింధూర వంశీ,రామిశెట్టి వెంకటేశ్వరరావు, పరిమి విష్ణు, తుపాకుల అప్పారావు, అయినంపూడి సాంబయ్య, చీమట శివ,షేక్ మీరావలీ, బొడ్డు రవి,విష్ణు, నాయకులు కార్యకర్తలు & రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి టీడీపీ నాయకులు ఆర్థిక సహాయం

**జి కొండూర్ మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం కేంద్రంలో గ్రామానికి చెందిన కొల ఉషా గుండెపోటుతో మరణించగా బాధిత కుటుంబానికి మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరావు (బుల్లి), ఆర్థిక సహాయం అందచేశారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, బేతపూడి నరసయ్య, పజ్జూరు జగన్, పజ్జూరు వెంకటేశ్వరావు, బెజవాడ గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోండి




**పెనుగంచిప్రోలు డిసెంబర్ 26 మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార రంగుల మహోత్సవం పెద్ద తిరునాళ్ల చిన్న తిరునాళ్ల కార్యక్రమాలను ప్రత్యేక అధికారులను నియమించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జగ్గయ్యపేట పట్టణానికి చెందిన చందల శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్, దేవదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అమ్మవారి కళ్యాణ మహోత్సవాలలో అనేక అవకతవకలు జరిగినాయి అని దాని వలన భక్తుల మనోభావాలు దెబ్బతనే విధంగా అధికారులు ప్రవర్తించారని మరలా పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు తెలిపారు. అమ్మవారి రంగుల మహోత్సవం-2026 కు రైతుల నుండి ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ప్రకటన చేశారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సంప్రదాయ ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు ఎద్దులు బండ్లు కలిగిన రైతుల నుండి తీసుకోవాల్సి దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేయడం జరిగింది. శ్రీ తిరుపతమ్మ మహోత్సవాల స్పెషల్ ఆఫీసర్, నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారి కే. బాలకృష్ణ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ అర్జున, ఆలయ అధికారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు పెనుగంచిప్రోలు గ్రామం నుండి రైతుల పేరుతో పెద్ద ఎత్తున ఆధార్ కార్డు పద్ధతిలో దరఖాస్తులను పశు సంవర్ధక శాఖ వారి ధ్రువీకరణతో లేకుండా సుమారు 945 దరఖాస్తులను స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధన ప్రకారం శ్రీ తిరుపతమ్మ ఆలయ ప్రాంగణంలో ఎడ్లబండ్లను ఎంపిక చేయకుండా పోలీస్ స్టేషన్ ఆవరణలో లాటరీ పద్ధతిలో చీటీలను వేసి బాలలచే డ్రా తీయించడం బాలల హక్కులను హరించడమే కాకుండా వారిని నిషేధిత లాటరీ అనే చెడు మార్గం వైపు నడిచేలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు. పై శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల మా ఆరాధ్య దైవంగా ఉన్న శ్రీ తిరుపతమ్మ ఆలయం ఇప్పటికే ఆర్ జె సి స్థాయి నుండి డిప్యూటీ కమిషనర్ స్థాయికి దిగజార్చడం జరిగిందని తెలిపారు. అమ్మవారి పుట్టింటి గ్రామం అనిగండ్లపాడు నుండి పసుపు కుంకుమల ఉత్సవాన్ని ప్రత్యేక తిరునాలుగా భావించి ఆ గ్రామ రైతులకు రంగుల మహోత్సవ సందర్భంగా అవకాశం కల్పించడంలో అధికారులు విఫలమైనారు అనే అన్నారు. శ్రీ తిరుపతమ్మ ఆలయ రంగుల మహోత్సవం అలాగే పెద్ద తిరునాళ్ల, చిన్న తిరునాళ్ల కార్యక్రమాలను ప్రస్తుత అధికారులు సజావుగా నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదని వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించి అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయాలని భక్తులు కోరుతున్నారు.

## ఉద్యోగస్తుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించిన కూటమి

### ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మెడికల్ అన్ ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ విధులు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క ఉద్యోగి కూడా నష్టపోకూడదనే ప్రభుత్వ ఉద్దేశమని అందుకే వారి సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించి ఉద్యోగుల కుటుంబాలలో వెలుగు నింపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మెడికల్ అన్ ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగుల విన్నపముల మేరకు వారియొక్క సమస్యలను ఆర్టీసీ బోర్డు లో ప్రతిపాదించి ఆ విషయాన్నీ ముఖ్యమంత్రి ద్రుష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అయన మా ప్రతిపాదనలు మన్నించి వారి సమస్యలకు ఈరోజు పరిష్కారం చూపడం ఎంతో అందకరమ న్నారు. అదేవిదంగా గత వైసీపీ ప్రభుత్వంలో 7వ్యాధులకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలు చూపించినప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ బోర్డు విన్నపములకు స్పందించిన ముఖ్యమంత్రి నేడు 21 వ్యాధులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించడం ఎంతో ఆనందకరంగా ఉంది అని అయన అన్నారు.

## ఘనంగా సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం




**విస్సన్నపేట మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించటం జరిగింది. విస్సన్నపేట సెంటర్ లో జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు మాట్లాడు తూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుంచి ఈ వంద సంవత్సరాల కాలంలో అనేక రంగాల ప్రజల సమస్యల మీద నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ అనేక విజయాలు ప్రజల పక్షాన సాధించడం జరిగిందని ఈనాటి అధికారములో ఉన్న ప్రభుత్వాలు ఆ చట్టాలను నిర్వీర్యం చేయాలని ప్రజల హక్కులను కాలరాస్తున్నాయని. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని. ఇటువంటి ప్రజావ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తుందని. దేశం మొత్తం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వీధి వీధినా వాడ వాడల పండగలా జరపటం జరుగుతుందని ఎర్రజెండా అజయంగా ముందుకు పోతుందని ఆయన అన్నారు.

## పోలీస్ సిబ్బందికి ఈగల్ కేసులపై అవగాహన సదస్సు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈగల్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో భాగంగా ఈగల్అధ్యక్షులు ఐ జి పి ఆకే రవికృష్ణ, ఎస్పీ లు మహేశ్వర రాజు,కె.నగేష్ బాబు సూచనల మేరకు కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఈగల్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఎన్ డి పి ఎస్ యాక్ట్ అవగాహన తరగతులను కృష్ణాజిల్లా హెడ్ క్వార్టర్స్ మచిలీపట్నం శుక్రవారం నిర్వహించారు. ఈ అవగాహన తరగతులకు కృష్ణాజిల్లా అన్ని పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన రైటర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ సుమారు 80 మంది సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ఎన్ డి పి ఎస్ యాక్ట్, సెర్చ్, సీజర్, శాంప్లింగ్ డిస్ట్రక్షన్ సమయంలో ఏ విధముగా అమలు చేయాలనే విషయముపై క్షుణ్ణంగా వివరించడమైనది. ఎన్ డి పి ఎస్ కేసులో భాగంగా సమాచారము వచ్చినప్పటి నుండి చార్జ్ షీట్ వేసే వరకు ఎస్సై ఆపై అధికారి పాటించాల్సిన నియమ నిభందనలు ముఖ్యంగా, జుడీషియల్ మేజిస్ట్రేట్ సమక్షంలో శాంపిల్స్ సేకరించుట ఇన్వెంటరీ సర్టిపై చేపించుట, శాంపిల్స్ ను ఎఫ్ ఎస్ ఎల్ కు కెమికల్ అనాలసిస్ కు పంపి రిపోర్ట్ వచ్చిన తదానంతరం డ్రగ్ డిస్ట్రిక్ట్ కమిటీ ఆద్వర్యం లో ప్రభుత్వం చే గుర్తించబడిన డ్రగ్ డిస్ట్రక్షన్ ప్లాంట్లో దహన ప్రక్రియ ను వివరించారు. ఈగల్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ చైతన్యం, సేఫ్ క్యాంపస్ జోన్, ఆపరేషన్ చైతన్యం గురుంచి క్షుణ్ణముగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ వి.పెద్దిరాజు, కృష్ణాజిల్లా ఈగల్ సిబ్బంది కె.బాలకృష్ణమూర్తి, కె.మురళి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా సీఎంని కలిసిన గురుమూర్తి



**పామర్రు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తి కుటుంబ సమేతంగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసంతో జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు గురుమూర్తి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చంద్రబాబు నాయుడు కు హామీ ఇచ్చారు. జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గురుమూర్తికి సూచించారు.

## బీసీ, ఓబీసీ, ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 2026 జనవరి 4 వ తేదీన తలపెట్టిన రాష్ట్ర బీసీ, ఓబీసీ ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం మచిలీపట్నం నియోజకవర్గ కన్వీనర్ పెద్దిబోయిన శ్రీనివాసరావు మీడియాకు తెలియజేశారు. గురువారం నగరంలోని చిలకలపూడి సెంటర్లో బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులతో కలిసి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే ఈ సభలో బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తారని, బీసీ మంత్రులందరూ పాల్గొంటారని తెలియజేశారు. జిల్లా, నియోజకవర్గ పరిధిలోని బీసీ, ఓబీసీ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు నీలపాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, కనుమూరి ఆంజనేయ ప్రసాద్, వల్లూరు సత్యనారాయణలు పాల్గొన్నారు.

## న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం అని దేవరపల్లి దానమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే, స్థానిక బలరామునిపేట ఐదు రోడ్ల సెంటర్ వద్ద, గత 70 సంవత్సరాలుగా తమ పూర్వీకులతో తమ సొంత స్థలంలో నివాసం ఉంటున్నామని, నేడు ఆ స్థలంలో అక్రమ కట్టడాలు ఏర్పాటు చేయడానికి, కొంతమంది రాజకీయ నాయకులు కుట్రలు పన్నుతూ, తమను రోడ్డుకు ఈడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కోర్టును ఆశ్రయించగా, కోర్టు ఇంజక్షన్ ఆర్డర్స్ మంజూరు చేసి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు, ఎటువంటి కట్టడాలు కట్టవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కోర్టు ఉత్తర్వులను సైతం ధిక్కరించి రేపో, మాపో ఆ ప్రాంతంలో అక్రమ కట్టడాల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. అయినప్పటికీ కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనం కోసం,ఆ స్థలంలో అక్రమ కట్టడాల నిర్మాణానికి ప్రారంభోత్సవం చేయడానికి సంసిద్ధులుగా ఉన్నట్లుగా తెలుస్తోంది. అలాంటి నిర్మాణాలు కనుక తలపెడితే తమకు ఆత్మహత్య శరణ్యమని బాధితురాలు, స్థల యజమానురాలు దేవరపల్లి దానమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

## స్వచ్ఛాంధ్ర ఈ-ఆటో ప్రారంభించిన విజయ్ కుమార్



**మైలవరం మేజర్ న్యూస్ :** కీర్తిరాయునిగూడెం గ్రామంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఈ-ఆటో వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఏపి లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన ఈ-ఆటో వాహనాన్ని నడిపిన అనంతరం తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని దీని ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని, గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని పంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్, మాజీ ఎంపీటీసీ గద్దల సుబ్బారావు, గ్రామ పార్టీ నాయకులు కొణతం రాముడు, నాగరాజు, మట్టకొయ్య సుందరం, మల్లాది దేవసహాయం, మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వంగవీటి రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో రంగా 37వ వర్ధంతి వేడుకలు

## రంగాకు నివాళులు అర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ, బండి రామకృష్ణ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వంగవీటి రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం వంగవీటి రంగా 37వ వర్ధంతిని పురస్కరించుకొని చారిత్రాత్మకమైన కోనేరు సెంటర్లో రంగా చిత్రపటానికి నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ శ్రీ కొనకళ్ళ నారాయణరావు,జనసేన పార్టీ ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వంగవీటి రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు రాయగిరి శ్రీరామ్ మోహన్ రావు అనంతరం పట్టణ పరిధి లోని వివిధ పేటలలో ఉన్న రంగా విగ్రహాలకు నివాళులర్పించి అనంతరం కోనేరు సెంటర్లో సభను ఏర్పాటు చేశారు. గడ్డంరాజు అధ్యక్షతన జరిగిన సభలో,పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొట్టే వెంకటరావు, మాదివాడ రాము,వాలిశెట్టిమల్లి, వాలిశెట్టి తిరుమలరావు, లోగిశెట్టి స్వామి,వడ్లమూడిచిన్న,రాధిక మాధవి,లంకిశెట్టి నీరజ,వెన్న సురేష్,చలమలశెట్టి సత్యనారాయణ, మానేపల్లి ఉషారాణి,విన్నకోట సంధ్య, రాయగిరి నాగబాబు,పరిమి మురళి, చిలకలపూడి సాయిదేవ్,పిచ్చయ్య,గళ్ళా తిమోతి,శాయన శివయ్య, చౌదరి, పినిశెట్టి వేణు,గంపలకృష్ణ, రామినాయుడు మోకా రవి ఉడుముల, బుజ్జి,సమీర్, భాషి, చంటి, చిరంజీవి, నాగరాజు, గోవింద్ నాగేశ్వరావు, రాజేష్ పడమట నాగరాజు, జన్ను నాగరాజు, తిరుమలశెట్టి, రాజు,మంత్రి పృథ్వి,గణేష్,రంగా అభిమానులు,పుర ప్రముఖులు కూటమి నాయకులు వివిధ వ్యాపార విభాగ సమస్త ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వేలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# వంగవీటి రంగాకి ఘన నివాళులర్పించిన గోపు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని వంగవీటి మోహన రంగా విగ్రహానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వంగవీటి మోహన రంగా పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా ప్రజల పోరాటమే తన పోరాటం అని నమ్మిన వ్యక్తి రంగా అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, మన ఆశయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పేదలు చేసే ప్రతి పోరాటంలో రంగా ఎప్పుడూ సజీవంగానే ఉంటారన్నారు. పేదల కోసమే రంగా పనిచేశారని అందుకే ప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోయారని పేర్కొన్నారు. పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. రంగా ప్రజల మనిషి, పేదల నాయకుడని కొనియాడారు. దివి మహేష్,పుప్పాల కొండ, కె.సుబ్బయ్య, సిహెచ్ నరసింహారావు, వీర జగదీష్,జొన్నల జోజి,కనపబత్తుల రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి తరం రాజకీయ నాయకులకు వాజ్ పాయి జీవితం ఆదర్శనీయం





**గన్నవరం, డిసెంబర్ 26, మేజర్ న్యూస్ :** సుదీర్ఘ రాజకీయ జీవితంలో విలువలతో కూడిన రాజకీయం చేసిన వాజ్ పాయ్ లాంటి మహానుభావుడిని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాలు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి జన్మదినోత్సవాన్ని బిజెపి ఆధ్వర్యంలో రోటరీ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ తొలిసారి ప్రధానిగా పదవి చేపట్టిన వాజ్పేయి పార్లమెంటులో బల నిరూపణ సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రల వల్ల ఒక ఓటు తో పదవిని కోల్పోయారని గుర్తు చేశారు. ఆనాడు వాజపేయి నైతిక, రాజకీయ విలువలు కట్టుబడి 13 రోజులు ప్రధాని గా పనిచేసి పదవిని వదులుకున్నారని తెలిపారు. ఆనాటి వాజ్పేయి త్యాగం నేడు దేశవ్యాప్తంగా బిజెపి జైత్ర యాత్రకు పునాదిగా యార్లగడ్డ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న ఉన్న వాజ్పేయి తన వాక్చాతుర్యంతో అందరినీ మెప్పించేవారని ప్రత్యర్థి పార్టీల్లోనూ ఆయనకు అభిమానులు ఉండటం విశేషమన్నారు. దేశ ప్రధానిగా ప్రోఖ్రాన్ అణు పరీక్ష నిర్వహించడం ద్వారా మన దేశ అణు సత్తాని ప్రపంచానికి చాటి చెప్పడంతో పాటు మన దేశ రక్షణ వ్యవస్థను బలోపేతం చేశారని కొనియాడారు. వాజపాయ్ వివాదరహితుడుగాను, అవినీతి మచ్చలేని నాయకుడిగా చివరి వరకు కొనసాగారని ఆయన జీవిత చరిత్ర ను దేశవ్యాప్తంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు తెలిసేలా పాఠ్యపుస్తకంగా చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు.

వాజ్పేయి జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు యార్లగడ్డ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాదెండ్ల మోహన్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, ఏఎంసీ డైరెక్టర్ కానూరు శేషు మాధవి, మాజీ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు మేడూరు శేషు బాబు, మండల అధ్యక్షులు నీలం అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్, శరణాల మాలతి, కిసాన్ మోర్చా నాయకులు గోపి, అరుణ కుమారి, వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, పాలడుగు నాని, జనసేన నాయకులు చిమటా రవివర్మ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర నూతన ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్పను అభినందించిన కేంద్ర మంత్రి పెమ్మసాని

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎస్టి కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప శుక్రవారం ఉదయం విజయవాడలోని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను మంత్రి నివాసములో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రంలో నూతనంగా నియమకం కాబడిన ఎస్టి కమిషన్ సభ్యులు పి.వెంకటప్పను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభినందించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండా అత్యంత వెనుకబడిన గిరిజన ప్రాంతం నుంచి తన కష్టాన్ని నమ్ముకుని స్థాయికి వెంకటప్ప రావడం పట్ల కేంద్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు గిరిజన సమస్యల కోసం, గతంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వెంకటప్ప చేసిన పోరాటాలను ఆయన అభినందించారు. అదేవిధంగా భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తరపున తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వెంకటప్పకు సూచించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్, రాష్ట్ర యువతనాయకులు రమేష్ పాల్గొన్నారు.

## వైభవంగా సమిష్టి కుంకుమ పూజ



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదముత్తేవి గ్రామంలోగల శ్రీకృష్ణాశ్రమంలో ముముక్షుజన మహా పీఠాధిపతి శ్రీముత్తేవి గౌరకృష్ణ గురుదేవుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధనుర్మాస వేడుకలలో భాగంగా 11వ రోజైన శుక్రవారం మహిళలతో సమిష్టి కుంకుమపూజాకార్యక్రమం పండితుల వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత వేకువజాము నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, నగర సంకీర్తన, సమిష్టి అనుష్టానం, తిరుప్పావైరసధునిసేవా కాలం, తీర్థ గోష్టి, శ్రీ లక్ష్మీపతి స్వామి వారి దేవాలయం నుంచి శ్రీ గోదాదేవి అమ్మవారి గ్రామోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆశ్రమ వాసులతో పాటు గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999